



# సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్న పింక్ లెమొనేడ్ ఎగ్జిబిషన్..

## భారీగా తరలివచ్చిన తల్లిదండ్రులు, చిన్నారులు

**పంజగుట్ట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** చిన్నారులకు రకరకాల దుస్తులు,వస్తువులతో శనివారం బంజారాహిల్స్‌లోని తాజ్‌క్రిష్ణలో ఏర్పాటు చేసిన పింక్ లెమొనేడ్‌కిడ్స్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులతో పాటు తల్లిదండ్రులు పెద్దఎత్తున సందర్శించి తాము అపురూపంగా చూసుకునే తమ బిడ్డలకు మరిచిపోలేని కానుకలు అందించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ ఎగ్జిబిషన్ మొత్తం కలియ తిరుగుతూ కనిపించిన ప్రతి వస్తువు కావాలని తల్లిదండ్రులను మారం చేసిన దృశ్యాలు ఉదయం నుండి సాయంత్రం వరకు కనిపించింది. సంస్థ నిర్వాహకులు అంకితీ సంఘీ,నందితా సురేఖ, సాక్షి గోయెంకాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనకు నగర వాసుల నుండి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన కనిపించిందని నిర్వాహకులు తెలిపారు. కిడ్స్ క్లాతింగ్, ఉమెన్స్ వేర్,స్టేషనరీ, గిఫ్ట్స్, జ్యూయలరీ, స్లీవ్‌వేర్, టాయ్స్, ఎడ్యుకేషన్ బుక్స్ ఇలా పలు రకాల వస్తువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లే ఏరియాలో ఉత్సాహంగా ఆడుకోవడంతో తల్లిదండ్రులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టాల్సన్నీ కళకళలాడుతూ కొనుగోలుదారలుతో నిండిపోయాయి. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు సాగిన ఈ ఎగ్జిబిషన్‌లో సుమారు మూడు వేలకు పైగానే సందర్శకులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

-లోతట్టు ప్రాంతాలు జలమయం
-రోడ్లపై నిలిచిన వరదనీరు
-గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు
-రెండు రోజులు భద్రం..





**హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త**

ఉరుములు, మెరుపులతో నగరంలో భారీ వర్షం కురిసింది. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతల్లో వరద నీరు నిలవడంతో వాహనాలు నిదానంగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..ఖైరతాబాద్, నాంపల్లి, బేగంపేట, అమీర్‌పేట, జీడిమెట్ల, సూరారం, బాలానగర్, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి, అల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, బేగంపేట్, సికింద్రాబాద్, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సూరారం, సనత్‌నగర్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బోరబండ, నారాయణగూడ, కోఠి, బేగంబజార్, సుల్తాన్ బజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, దోమలగూడ, ట్యాంక్ బండ్, తార్నాక, బోడుప్పల్, నాచారం, హయత్ నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, బోడుప్పల్, అమీర్‌పేట,అంబర్‌పేట, రామంతాపూర్, ఓయూ, నల్లకుంట, బర్కత్‌పుర, హిమాయత్‌నగర్, అబిడ్స్, ముషీరాబాద్, దోమలగూడ, ఆర్టీసిక్రాస్‌రోడ్డు, చంద్రాయణగుట్ట, పాతబస్తీలోని తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. బోయిన్‌పల్లి, మారేడుపల్లి, అల్వాల్, బాలాజీనగర్, ప్యాట్నీ ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుత్బుల్లాపూర్,చింతల్, గుండ్లపోచంపల్లి,మలక్‌పేట, వనస్థలిపురం,సరూర్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. రానున్న రెండు రోజులు ప్రజలు అలర్ట్‌గా ఉండాలని సూచించింది.

**గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు..**

వర్షానికి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఖైరతాబాద్ మీదుగా కోఠి వెళ్లే రోడ్‌లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. అమీర్‌పేట నుంచి మాదాపూర్ వెళ్లే మార్గంతో పాటు పంజాగుట్ట నుంచి కొండాపూర్ రోడ్డు, సికింద్రాబాద్ నుంచి జూబ్లీహిల్స్, మాదాపూర్ మీదుగా హైటెక్‌సిటీ వెళ్లే రోడ్డు మొత్తం వాహనాలతో బ్లాక్ అయింది. జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఒక్కో వెహికిల్ ఇంటికి చేరడానికి కనీసం గంట సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా..అనూహ్యంగా పెరిగిన వాహనాల రద్దీతో ఏం చేయలేకపోయారు.నగరంలో ప్రధానరోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికింద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు, హబ్సిగూడ-నాచారం, ఉప్పల్- మేడిపల్లి..వరంగల్ జాతీయ రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# కోకాపేట్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- ప్రభుత్వ భూముల జోలికి వస్తే జైలుకు పంపుతాం : తహసీల్దార్




కోకాపేట్‌లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన 8.గదులను కూల్చి వేస్తున్న గండిపేట మండల రెవెన్యూ అధికారులు.

**నార్సింగి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** గండిపేట మండలంలోని కోకాపేట్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మించుకున్న 8.కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. కోకాపేట్ సర్వే నెంబర్ 147.లో ఉన్న ప్రభుత్వ భూమిలో స్థానికులు కొందరు వెయ్యి గజాల స్థలంలో 8.గదులు నిర్మించారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య జేసీబీల సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల జోలికి వస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు భావి తరాల అవసరాల కోసం ఉపయోగపడుతాయని, భూముల ధరలు పెరిగాయని వాటిని చెరబడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ప్రభుత్వ భూమంటే ప్రజలందరిదని, మీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేస్తే వెంటనే మండల కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని, మాకు సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఇకపై గండిపేట మండల పరిధిలోని ఏ గ్రామంలో అయినా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. కబ్జాదారులు ఎంతటి పెద్దలైనా వదిలేది లేదని శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు విక్రమ్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ బాధిత కుటుంబాలకు అన్నివిధాలుగా న్యాయం చేస్తాం

-అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ -జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ



మలక్‌పేట్‌లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బలాల తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** మూసీ ఆధునీకరణలో భాగంగా చేపడుతున్న పనుల వల్ల నష్టం జరిగిన కుటుంబాలకు అన్నివిధాలుగా న్యాయం చేస్తామమని ఈవిషయంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఇమేజ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకుపోవడానికి మూసీనది తీరాన్ని టూరిజం హబ్‌గా చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశేషకృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం చంచల్‌గూడ వద్ద 284 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో లబ్దిదారులకు ఇంకా పంపిణీ చేయాల్సిన ఖాళీగా ఉన్న డబుల్‌బెడ్‌రూం గృహ సముదాయాన్ని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ బలాలా, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌లతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూసీనది అభివృద్ధిలో భాగంగా నిర్దేశించిన ప్రకారం గృహాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఖాళీగా ఉన్న గృహాలను మూసిబాధితులకు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి వివరించారు. చంచల్‌గూడ ఎక్స్‌రోడ్‌లో 284 గృహాలు నిర్మించగా అందులో 142 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగతా 141 ఖాళీగా ఉన్నట్లు జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట తెలిపారు. ఈసందర్భంగా మంత్రి ఖాళీగా ఉన్న గృహాలను పరిశీలించారు. అనంతరం వనస్థలిపురంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. సుమారు 90 గృహాలు ఖాళీగా ఉన్నాయని, మూసీనది బాధితులకు ఇస్తామన్నారు. హైదరాబాద్ నగరం సాంస్కృతికంగా పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని బాధిత కుటుంబ మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఇందిరా మహిళాశక్తి కింద లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వివరించారు. హైదరాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా 3500 మందికి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అర్హులైన వారందరికి పంపిణీ చేస్తామన్నారు. అంతేకాకుండా జంట జలాశయాలకు గోదావరి నీరు సరఫరా కోసం నిధులు కేటాయించడం జరిగిందని తద్వారా అట్టి నీరు మూసినదిలో మురుగు నీరు లేకుండా స్వచ్ఛమైన నది ప్రవాహం రావడంతో టూరిజం అభివృద్ధిచేసి ప్రపంచానికి చాటి చెప్పేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రోడ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్‌లు వెంకటాచారి, ప్రతిమా సింగ్ , మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ దేవాలయ నెల హుండీ ఆదాయం రూ.47,050.



గోల్కొండ హుండీని లెక్కిస్తున్న సభ్యులు.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** గోల్కొండ శ్రీజగదాంభిక మహంకాళీ దేవాలయ హుండీ లెక్కింపును శనివారం ఆలయ ఈ.ఓ శ్రీనివాస్ రాజు సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ..శ్రీజగదాంభిక మహంకాళి దేవాలయ హుండీని ప్రతి నెల లెక్కించడం జరుగుతుందని, లెక్కింపులో భాగంగా ఈనెల హుండీ మొత్తం ఆదాయం 47 వేల 050 రూపయాలు రావడం జరిగిందని తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాలయ ఇన్‌స్పెక్టర్ సరేందర్, దేవాలయ వృత్తి పనివారుల సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, మాజీ అధ్యక్షులు బోమ్మల సాయిబాబాచారి,బొల్లం నవీన్, రాములు, వినోద్ కుమార్‌లు ఉన్నారు.

## 24గంటలూ విద్యుత్‌శాఖ అప్రమత్తం

-సిఎండీ ముషారఫ్ ఫారుఖీ



పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్న సిఎండీ ముషారఫ్ ఫారుఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** శుక్రవారం రాత్రి నగరంలో కురిసిన భారీ వర్షాలకు అక్కడక్కడ కొన్ని చోట్ల చెట్లకొమ్మలు, విరిగి విద్యుత్ తీగలపై స్థంబాలపై పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్న సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ నులు చేపట్టి సరఫరాను సాధారణ స్థితికి తెచ్చారు. ఈనేపథ్యంలో టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫారుఖీ శుక్రవారం అర్థరాత్రి స్వయంగా పర్యటించి పునరుద్దరణ పనులను పర్యవేక్షించారు. గ్రేటర్ పరిధిలోని బంజారాహిల్స్ ,బైరామల్‌గూడ, మణికొండ, బండ్లగూడ, కిస్మత్ పూర్, శంకర్ మఠ్, తార్నాక, లంగర్‌హౌజ్ ఇతర ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు చెట్లు కూలిపోవడం, పోల్స్ విరగడం, ఇతర వస్తువులు లైన్ల మీదపడటం వంటి కారణాలతో 19ఫీడర్లు బ్రేక్‌డౌన్ అయ్యాయి. ఈసందర్భంగా సిఎండీ మాట్లాడుతూ విద్యుత్‌శాఖ పరంగా రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొని నిరంతర సరఫరా అందించేందు సిద్దంగా ఉన్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎమైనా సమస్యలు ఉంటే ఎలక్ట్రిసిటీ కంట్రోల్ రూం 1912 నెంబర్ కానీ, ఏరియా విద్యుత్ అధికారులకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:**

తిరుమల పవిత్రతను, హిందువుల మనోభావాలను దెబ్బతినేలా చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి, అప్పటి టిటిడి చైర్మన్, బోర్డు సభ్యులు, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు న్యాయవాది కె.కరుణా సాగర్ శనివారం సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు తయారీలో జంతువుల కొవ్వుతో కూడిన నాణ్యత లేని నెయ్యిని ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని పల్టీకొట్టిన కారు

-మహిళ మృతి, ఇరువురికి గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:**

కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో మహిళ మృతి చెందగా... ఇరువురు వ్యక్తులు గాయాలపాలైన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... జవహర్‌నగర్‌కు చెందిన మేడిశెట్టి శివ నేరెడ్‌మెట్ ప్రాంతంలోని జీఓఈ కంపెనీలో కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. అతను దమ్మాయిగూడకు చెందిన కారుడ్రైవర్ సానిక అనిల్, ఈసీఐఎల్‌లో రిసెప్షనిస్టుగా పనిచేసే సోపటి శ్రీవల్లి(23)తో కలిసి నల్గొండ నుంచి ఈసీఐఎల్‌కు ఎర్టిగా కారు(టిఎస్08జెబి6547)లో వెళ్తున్నారు. తారామతిపేట సమీపంలో ఔటర్ రింగురోడ్డుపై ఎగ్జిట్ నెంబరు 10 వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీకొట్టింది. ప్రమాదంలో కారులోనుంచి బయటపడిన శ్రీవల్లి తీవ్రంగా గాయపడి సంఘటన స్థలంలోనే మృతచెందింది. కారులోని శివ, అనిల్‌లు గాయాలపాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రోజు రోజుకు పెరుగుతున్న గుర్తు తెలియని శవాలు

-మార్చురీ నుంచి తీవ్ర దుర్వాసన

**అఫ్జల్‌గంజ్,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** నగరంలో ట్రై కమీషనరేట్ల పరుధిలో రోజు రోజుకి గుర్తు తెలియని శవాల సంఖ్య పెరిగిపోతున్నాయి. ప్రతి రోజు నగరంలో కనీస నాలుగైదు గుర్తు తెలియని మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. కాగా వీటిలో గుర్తింపుకు నోచుకునేవి సగం కూడా లేకపోవడం గమన్వారం నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరుధులలో లభించే గుర్తు తెలియని వ్యక్తుల శవాలను ఆయా పోలీస్ స్టేషన్‌లకు చెందిన పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా,గాంధీమార్చులకు చేరుస్తుంటారు.ఇలా లభించిన శవాలను గుర్తు తెలియని శవాలుగా నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహిస్తారు. పోస్టుమార్టం నిర్వహించి శవాలను మార్చురీలలో కొద్ది కాలం గుర్తింపుకోసం మార్చురీలో భద్రపరుస్తారు. నగరానికి చెందిన పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన గుర్తు తెలియని మృతదేహాలను 48గంటలపాటు వివిధ జిల్లాలకుచెందిన గుర్తుతెలియని మృతదేహాలను మాత్రం 72 గంటలపాటు మార్చురీలో భద్రపరిచిన తరువాత గుర్తింపు నోచుకోకపోవడంతో పోలీసులు మృతదేహాల ఖననం కోసం మహానగర పాలకసంస్థకు అప్పగిస్తారు. గుర్తుతెలియని మృతదేహాలను దర్యాప్తు చేయడంలో ఆయా పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.గుర్తు తెలియని మృతదేహాలను లభించిన ప్రదేశంనుంచి మార్చురీకి తరలించాలంటే సంబంధిత అధికారులకు రెండు వందలనుంచి నాలుగు వందల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వాపోతున్నారు.తమ జేబులోనుంచి పెట్టుకోవలసి వస్తుందన్నారు.ముఖ్యంగా రవాణా, పోటోల ఖర్చులు శవాని తరలించే వారికి ఇవ్వాల్సి వస్తుం దన్నారు.చాలా వరకు కేసులను దర్యాప్తు చేయకుండా మూసి వేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.పోలీసులకు అధిక పనిభారం పెరగడంతో గుర్తు తెలియని శవాలను మిస్టరీని చేదించేందుకు గాను ఆసక్తి చూపడం లేదు.కనిపించకుండా పోయిన గుర్తు తెలియని శవాలుగా మారిని కుటుంబ సభ్యులు,బంధువులు అతని రాక కోసం ఎదరు చూస్తుంటారు.కాని తమ ఆప్తుడు తిరిగి రానిలో కానికి వెళ్లి పోయాడనే కాలంగా గడుపుతుంటారు. పూర్వం ప్రతి ఒక్కరికి చేతులపై చాతిపై,ముఖం పై పచ్చబొట్టు వేయించుకునేవారు.అంతేకాకుండా టైలరింగ్ మార్క్ ఆధారంగా చనిపోయిన వ్యక్తి గుర్తు పట్టేవారు.దీనికి ద్వారా కూడా పోలీసులు ఎన్నో కేసులను మిస్టరీ చేదించినట్లు పోలీసులు తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు రేడిమేడ్ డ్రెస్‌లను కొనుగొలు చేసి వేసుకోవడంతోపాటు దృరష్టావశాత్తు గుర్తు తెలియని వ్యక్తులు మరణిస్తే గుర్తుపట్టడం పోలీసులకు కష్టతరంగా మారింది. పోలీసు అధికారులు గుర్తుతెలియని వ్యక్తులు మరణాల మిష్టరీని చేదిస్తే కొంత వరకైనా బంధువులకు మనశాంతి కలుగుతుంది. లేని పక్షంలో పోలీసులు క్షుణంగా దర్యాప్తు చేయకుండా కేసును మూసి వేస్తే గుర్తు తెలియని వ్యక్తుల కోసం బంధువులకు ఎదరు చూపులు తప్పవు. దీనికి తోడు ఉస్మానియా మార్చురీ నుంచి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తుంది.ఏమి చేయలేక పోతున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి



కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గంజి రఘునాథ్.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు శనివారం కార్వాన్ మార్కండేయ భవన్‌లో ఘనంగా జరిగాయి. కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పద్మశాలి ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ..కొండా లక్ష్మణ్‌బాపూజీ స్వాతంత్ర్యోద్యమంతో పాటు నిజాం నిరంకుశ విదానాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడన్నారు. నికార్సైయిన తెలంగాణ వాది కొండా లక్ష్మన్‌బాపూజీ హైదరాబాద్ శాసనసభకు ప్రాతినిథ్యం వహించాడని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్తన్నారు. చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అంబటి సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్ల జితేందర్, ఉపాధ్యక్షులు చిలువరు క్రాంతి, దాసరి మధుసూదన్, కార్యదర్శి నామ పండరి, నామని సంతోష్, సతీష్‌లు ఉన్నారు.

## ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి

**-బ్రహ్మకుమారీస్ సంస్థ సీనియర్ ఫ్యాకల్టీ బికె.వసంతలక్ష్మి**



ప్రసంగిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ సీనియర్ ఫ్యాకల్టీ బికె.వసంతలక్ష్మి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బ్రహ్మకుమారీస్ సంస్థ సీనియర్ ఫ్యాకల్టీ బికె.వసంతలక్ష్మి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బికె.అనంతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా ప్రకటించిందని, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందుకుగాను ఆచరణీయ కార్యక్రమాలలో భాగంగా పవర్ ఆఫ్ థింకింగ్ గోల్ సెట్టింగ్స్ ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా మెడిటేషన్‌ను నిత్యకృత్యంగా అలవర్చుకుని సమాజానికి, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కౌన్సిలింగ్ విభాగం ప్రతినిధి మితిక వజీర్ హజారే తదితరులు పాల్గొన్నారు.


## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి శ్రేణులు

**నిజాంపేట్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా విదేశీ గడ్డపై భారతదేశ రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని, ప్రతిష్టను భంగపరిచినందుకు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి అర్బన్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ కన్వీనర్ మల్లారెడ్డి పాల్గొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అనంతరం హనుమాన్ టెంపుల్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను, రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని విదేశాలలో అసభ్యకరంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటన్నారు. భారతదేశ ప్రజలకు రాహుల్‌గాంధీ క్షమాపనలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి అభివృద్ధి కనపడకపోవడం దురదృష్టకరమన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ విస్పష్టమైన వైఖరిని తెలియజేస్తుందని, రిజర్వేషన్లపై అమలు కాంగ్రెస్ పార్టీకి ససేమిరా ఇష్టంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్‌రావు, చక్రధర్, శిల్పారెడ్డి, బిక్షపతి యాదవ్, ప్రసాద్‌రాజు, శ్రీనివాస్ గుప్తా, కౌశిక్, అంజి, రాము, గంగాధర్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామికి కవచం బహూకరణ



భక్తులను సన్మానిస్తున్న దృశ్యం

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లో ప్రసిద్ధిచెందిన బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయలో కొలువై ఉన్న గరుడ అళ్వార్ విగ్రహానికి భక్తులు శ్రీనివాస్, వీరమణి, ప్రీతిరెడ్డి కవచాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ ట్రస్ట్ సలహాదారు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కవచం అందజేసిన భక్తులతో ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, జగన్నాథం, యాదయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని నెహ్రూనగర్ పార్క్ సమీపంలో కార్పొరేటర్ కొంతం దీపిక బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం జరిపిన అభివృద్ధిని వివరిస్తూ బీజేపీకి అండగా ఉండాలని కోరారు.

## కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించాలని కమిషనర్‌కు వినతి..

**నిజాంపేట్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** నివాస్ జర్నలిస్ట్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అధ్యక్షుడు ఆస్కాని మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, ప్రధాన కార్యదర్శి గుంటూరు శేఖర్‌లు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కమీషనర్ సౌజన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ గ్రామ పరిధిలోని 334 సర్వే నెంబర్ లోని ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ కమీషనర్ సౌజన్యను జర్నలిస్ట్ సంక్షేమ సభ్యులు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీతో పాటు చుట్టుపక్కల కాలనీ వాళ్ళం అందరం కలిసి సర్వే నెంబర్ 334 ఖాళీ స్థలంలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ప్రధానంగా గణపతి నవరాత్రులు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండుగ, హెల్త్ క్యాంపులు, ఓటర్ నమోదు లాంటి వివిధ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటామని తెలిపారు. దీనిని కొనసాగించే క్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందుని సంప్రదించగా ఒక కమ్యూనిటీ హాల్‌తో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికి గాను వెలుసుబాటు కల్పించే విధంగా శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం ద్వారా భూకేటాయింం జరపడంతో పాటు నిధులు మంజూరు



కమీషనర్ సౌజన్యకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

చేయాలని కోరడం జరిగిందన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ తన నిధులతో పాటు మున్సిపల్ నిధులు కూడా జోడించి ఇక్కడ ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ఆమోదం తెలిపారని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ పాలకమండలి ఈ విషయాన్ని ఆలోచించి నిధులు కేటాయించడంతో పాటు ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొలిపాక వెంకట్, కోట కృష్ణారావు, పితాని శ్రీనివాసరావు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం నాకు ఇష్టం : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**పంజగుట్ట, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):** నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో తాను ఎపుడూ ముందుంటానని హైదరాబాద్ లోకసభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లో సఫారీ కిడ్స్ ప్రీ స్కూల్ రెండో కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సఫారీ కిడ్‌లాంటి అంతర్జాతీయ సంస్థ తన ఎదుగుదలకు హైదరాబాద్‌ను ఎంచుకోవడం చూసి తాను హైదరాబాద్ వాసిగా గర్వపడుతున్నానన్నారు. సృజనాత్మక ప్రపంచస్థాయి ప్రాథమిక విద్యను అందించడంలో వారి నిబద్ధత నగరంలో మేము పెంపొందించాలనుకుంటున్న విలువలకు అనుగుణంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రతిభకు, పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున మన ప్రాంతానికి వారి నైపుణ్యాన్ని తీసుకురావడానికి మన పిల్లలకు అందుబాటులో ఉన్న విద్యావకాశాలను మరింత పెంచడానికి మరిన్ని గ్లోబల్ బ్రాండ్‌లకు మద్దతు ఇవ్వడానికి తాను ఎపుడూ ఎదురు చూస్తుంటాను అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులను ఎంపీ అభినందనలు తెలిపారు.

### బాబుల్ రెడ్డి నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



బాబుల్‌రెడ్డినగర్‌లో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్యెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక ప్రజలు నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంసి రవి కిరణ్, ఈఈ నాగేందర్‌తో హెచ్‌ఎం డబుల్ ఎస్, విద్యుత్ శాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వీనులవిందు నేత్రపర్వం జాతీయస్థాయి సంగీత నృత్యపోటీ ప్రదర్శనలు



జాతీయస్థాయి నృత్యసంగీత పోటీప్రదర్శనల్లో ఒక దృశ్యం

**నాంపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, నవ్యనాటకసమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో జరిగిన 49వ జాతీయస్థాయి అకిలభారత సంగీత నృత్యపోటీ ప్రదర్శనలు మూడవరోజు హాజరైన అశేష సంగీత కళాప్రియులకు వీనులవిందు, నేత్రపర్వం కావించాయి. ప్రతిభకు పట్టంకడుతూ భారతీయ శాస్త్రీయ నృత్య సంగీతరీతుల్లో యువకళకారులను ప్రోత్సహిస్తూ ఆరున్నర దశాబ్దాలుగా సాంస్కృతికరంగానకి సేవలందిస్తున్న నవ్యనాటకసమితి తన ప్రత్యేకతను చాటుకుంటుందని పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ప్రముఖ పారిశ్రామికవేత్త రజిత్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర, నృత్యగురువులు నిష్టల సుధామాల, వి.విజయకుమార్, సుధారాణి, వి.వాణీరమణ, ఆర్.చంద్రశేఖర్ తదితరులు ప్రముఖ నృత్యగురువులు పట్నం శివప్రసాద్, నాగసాయి, ఇందుమతిలను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

### నిమజ్జనం ఘర్షణలో ఇద్దరు వ్యక్తులకు కత్తిపోట్లు..

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** వినాయక నిమజ్జన వేడుకల్లో యువకులు మధ్య జరిగిన గొడవలో ఇద్దరు వ్యక్తులపై కత్తితో దాడి చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమీర్‌పేటకు చెందిన జగ్‌జ్యోత్‌సింగ్ శుక్రవారం రాత్రి కూకట్‌పల్లిలోని యాదవ బస్తీలో ఓ వినాయ నిమజ్జనం వేడుకలోన్ల పాల్గొనేందుకు వచ్చాడు. ఈ క్రమంలోనే బజరంగ్‌దళ్, యాదవ బస్తీకి చెందిన వినాయకులు రామాలయం దేవాలయం వద్దకు చేరుకున్నాయి ఆ సమయంలో యువకుల మధ్య గొడవ చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే తన స్నేహితులపై దాడి చేస్తారా అంటూ జగ్‌జ్యోత్‌సింగ్ కూకట్‌పల్లికి చెందిన అవినాష్ రావు, నవీన్‌రావులపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో వారిరువురికి గాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దాడికి పాల్పడిన నిందితుడిని అందుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేద విద్యార్థులకు చేయూత

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పూర్వ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థినికి నగదు పురస్కారాన్ని ప్రదానం చేసే కార్యక్రమం శనివారం బాగ్‌లింగంపల్లి విఎస్టీ యూనియన్ కార్యాలయం ఆవరణలోని అజామాబాద్ కెవికె ప్రభుత్వ స్కూల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఎస్‌ఎస్‌సిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన డి.బ్యూలాకు రూ.10వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు బాబీ, నరేందర్‌గౌడ్, రవియాదవ్, మల్లేష్, రణధీర్‌రెడ్డి, సత్యనారాయణ, రాములు, మధు, అతిక్, శంకర్, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, వెంకటేష్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## 'అక్కినేని అభిమానుల పండుగ'



ప్రముఖ నటీమణి, శాస్త్రీయ నృత్యకళాకారిణి మంజుభార్గవిలను సత్కరిస్తున్న సుద్దాల అశోక్‌తేజ, కెవి.కృష్ణకుమారి, రేలంగి నర్సింహారావు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర మణిమకుటం అక్కినేని నాగేశ్వరరావు అని జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'అభినందన సాంస్కృతిక సాంఘిక సేవా సంస్థ, సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ముగింపు సందర్భంగా 'అక్కినేని అభిమానుల పండుగ' కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, సంజయ్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది. తిరుమల బ్యాంక్ నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ అనునిత్యం తనకుతాను చెక్కుకున్న శిల్పి అని, తాత్విక విద్యలను తెలిసిన అధునాతన యోగి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటీమణి, శాస్త్రీయ నృత్యకళాకారిణి మంజుభార్గవి, ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు, శ్రీమణి, విశిష్ట ఎస్టేట్స్ అధినేత ఆర్.వెంకటేశ్వరరావు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి. కృష్ణకుమారి, 'శ్రమశక్తి' అవార్డుగ్రహీత పొన్నాడ మోహన రావు, ఐదు రాష్ట్రాల నుంచి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని సినిమా సన్నివేశాల వీడియో క్లిప్పింగ్‌ల ప్రదర్శన, అక్కినేని క్విజ్ జరిగింది. 'లలిత గాన తిలక' సంయుక్త బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు, గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, నండూరి లక్ష్మణ్, సంయుక్త, శశివదన నిర్వహణలో అక్కినేని సినీ గీతమాలిక అద్భుతంగా సాగింది.


## స్వరాష్ట్రం కోసం పరితపించిన అసలైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ



కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** స్వరాష్ట్రం కోసం పరితపించిన నిఖార్సయిన తెలంగాణ వాది కొండాలక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అన్నారు. శనివారం కొండలక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ జలదృశ్యం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన త్యాగశీలని కొనియాడారు. నిస్వార్థపరులైన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం: జంపన ప్రతాప్



ఉచిత దంతపరీక్షల కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల న్యూసిటీ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రజల కోసం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించడం కొనియాడదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి సరేష్‌రావు, లక్ష్మణ్, తమ్మల నాగేందర్, ఆశీర్వాదం, నారాయణ, ఆరోగ్యం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో తెలంగాణ ఉన్నత విద్య

**-రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి**

**చార్మినార్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ప్రపంచీకరణ, ఇంటర్నేషలైజేషన్ నేపథ్యంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాతో ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో ఉన్నత విద్యా మండలి అన్ని విధాల కృషి చేస్తున్నదని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి అన్నారు. పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాలలో జరిగిన డిగ్రీ కోర్సులపై అధ్యాపకులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ విద్యార్థులకు ధీటుగా మన విద్యార్థులు కూడ నిలబడాలన్న సంకల్పంతో, కోవిడ్, సంక్లిష్ట పరిస్థితులలో కూడ బ్రిటీష్ కౌన్సిల్ సహకారంతో యుకెలో ఏడు విశ్వ విద్యాలయాలను సంద ర్శించి బికాం ఫైనాన్స్, బిఏ ప్రత్యక కోర్సుల రూప కల్పన చేశామని తెలిపారు. అధ్యాపకులు తమ జ్ఞాన పరిధులను విస్తరింప చేసుకోవటానికి, మెరుగైన బోధనా పద్ధతులను సమకూర్చుకోవడానికి అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన తెలియజేశారు. విద్యార్థుల జీవితాలను మార్చే శక్తి అధ్యాపకులకు మాత్రమే ఉందని, తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి ప్రవేశ పెట్టిన దోస్త్ నేడు భారత దేశంలో అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అతిధి రాజనీతి శాస్త్ర ఆచార్యులు శ్రీ లత మ్లాట్లాడుతూ ఉన్నత విద్యామండలి దార్శినికంగా తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన సంస్కరణలు భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా రంగ ముఖ చిత్రాన్ని మార్చబోతున్నదని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్, డా.ప్రవీణ్ కుమార్, డా.శ్రద్ధానంద్, సంతోషిణీ, డా.శ్రీనివాస్, డా.ఐజాజ్ సుల్తానా, డా.విప్లవ దత్, శుక్లా, డా. మల్లిఖార్జున్, డా.భాస్కర్, ఫూన్సీ, డా. కృష్ణవేణి, శాంతి, రవీంద్రబాబు, ఇఫత్‌ఉన్నీసాలు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం ఉద్యమశక్తిగా యువతరం ముందుకు రావాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి కోసం ఉద్యమశక్తిగా యువతరం ముందుకు రావాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ నేత, పూర్వ ఎమ్మెల్సీ కె.యాదవరెడ్డి, జాతీయ అధ్యక్షుడు డి.సుధాకర్, తెలంగాణ సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్(కెవిఎల్) రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు జి.రఘుపాల్ పిలుపునిచ్చారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐపిఎస్ఓ జాతీయ, రాష్ట్ర నాయకులు, నాయకులు, కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగోళంపై యుద్ధం మదాన్ని సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టేందుకు శక్తివంతమైన యువతరం ముందుకు రావాలన్నారు. నవతరం సాహిత్య ఉద్యమంలో భాగంగా ప్రపంచ శాంతి సాహిత్యాన్ని విస్తరించి కృషి



కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ నేత, పూర్వ ఎమ్మెల్సీ కె.యాదవరెడ్డి, సంఘం జాతీయ అధ్యక్షుడు డి.సుధాకర్,

జరగాలన్నారు. ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం ఉన్మాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని, పాలస్తీనాలో జరుగుతున్న యుద్ధాలను, ఉక్రయిన్, రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఖండించారు.

## పదోన్నతులు హర్షం వ్యక్తం చేసిన విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్



పదోన్నతుల సందర్భంగా మిఠాయిలు పంచుకుంటున్న విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ జెన్కోలో 62మంది అకౌంట్స్ అధికారులకు పదోన్నతులు కల్పించడం పట్ల విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఏఓఏటి) హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు శనివారం విద్యుత్ సౌధలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య మాట్లాడుతూ కోర్టు కేసుల దృష్ట్యా ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి పదోన్నతులు కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఎనర్జీ సెక్రటరీ ,ట్రాన్స్ కోజెన్‌కో సిఎండీ రోనాల్డ్‌రోస్, డైరెక్టర్ అజయ్, ఫైనాన్స్ డైరెక్టర్ అనురాధలకు ఉద్యోగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నాసర్ షరీఫ్, శ్యామల్‌రావు, స్వామి, అనురాధ, ప్రసాద్, లొంక అశోక్, వెంకట్, పరమేష్, శ్రీనివాస్, సిద్దిరాములు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

### యోహోవా సాక్షుల ప్రాదేశిక సమావేశాలు..

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** 2024 యోహోవా సాక్షుల ప్రాదేశిక సమావేశం హైదరాబాద్ కొంపల్లిలోని హైందవ గౌరిక్ కన్వెన్షన్ సెంటర్‌లో సెప్టెంబర్ 20 నుండి 22 వరకు జరుగుతాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి దాదాపు 2500మంది హాజరవుతున్నారు. ప్రతీరోజు చెడువార్తలతో నిండి ఉన్న ఈ రోజుల్లో మంచివార్త ఎందుకు అవసరం అనే దానిపై ప్రోగ్రామ్ డిజైన్ చేయబడింది. పిల్లలు, పెద్దలు, కుటుంబాలు పాజిటివ్‌గా ఎలా అలోచించాలో ఈ సమావేశం సహాయం చేస్తుందని సమావేశ కో ఆర్డినేటర్ ఇసాక్ బెన్ని చెప్పారు. భారతదేశంలో 48 కన్వెన్షన్లు ఎనిర్వహిస్తున్నట్లు సువార్త పుస్తకాల్లో యేసుకథ ఎపిసోడ్ 1 వీడియో డ్రామ ఈ సమాశానికి హైలెట్ అని యోహోవా సాక్షులు స్థానిక ప్రతినిధి కె.వినోద్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ఆదివారంతో ముగుస్తుంది.

### నేడు విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**చార్మినార్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** చార్‌కమాన్ స్వర్ణకార చారిటబుల్ ట్రస్ట్, చార్‌కమాన్ స్వర్ణ కార యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. పాతబస్తీ చార్‌కమాన్‌లోని చార్‌కమాన్ స్వర్ణకార భవనంలో పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ చార్‌కమాన్ స్వర్ణకార భవనం నుంచి ప్రారంభమై పలు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం ఉప్పల్ భగాయత్ (పిల్లర్ నెంబరు 808) వద్ద జరగనున్న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంకు చేరుకుంటుందని చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్ ప్రతినిధులు బొడ్డుపల్లి రవి ప్రశాంత్, గోల్కొండ శ్రవణ్ కుమార్ చొప్పదండి రామకృష్ణలు తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం జరగవలసి ఉన్నప్పటికి శ్రీ వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా 22వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు.

### పంజగుట్టలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):** పంజగుట్టలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పెద్దఎత్తున దాడులు నిర్వహించారు. పలు హోటళ్ళతో పాటు పంజగుట్టలోని మెరిడియన్ రెస్టారెంట్‌లలో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వారు రెస్టారెంట్‌లను నడుపుతున్నారని గుర్తించారు. అయితే ఈ మధ్య తరచుగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు జరుపుతున్నా ఫుడ్ వ్యాపారం చేసేవారిలో మార్పు మాత్రం కానరావడం లేదు. కేవలం లాభార్జనే ధ్యేయంగా వారు ముందుకు పోతున్నా అధికారులు మాత్రం తూతూ మంత్రపు చర్యలతో మమ అనిపిస్తున్నారని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెస్టారెంట్‌లలో తనిఖీలు చేసిన అధికారులు ఆయా సంస్థల పట్ల మాత్రం కఠినంగా వ్యవహరించలేకపోవడంతో మళ్ళీ వారు యధారాజా తథా ప్రజ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు ఒక్క రెస్టారెంట్‌నైనా సీజ్ చేశారా అని పంజగుట్టలోని రిటైర్డ్ ఆర్మీ అధికారి ఒకరు ప్రశ్నించారు. తనిఖీల సమయంలో అధికారులు హడావుడి చేయడం తర్వాత మరచిపోవడం తంతుగా మారిపోయిందని పలువురు స్థానికులు విమర్శిస్తున్నారు. ఇకనూనా అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న ఇలాంటి కుహానా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

### అంతరిస్తున్న వృక్ష జాతుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


**చార్మినార్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పర్యావరణం పట్ల ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, ముఖ్యంగా వృక్ష శాస్త్ర విద్యార్థులు శాస్త్రీయ పరిశోధనల ద్వారా జీవ వైవిధ్యాన్ని, జీవ పరిణామ శాస్త్రాన్ని అధ్యయనం చేయాలని విశ్రాంతి ఆచార్యులు మనోహరాచారి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో శుక్రవారం వృక్ష వర్గీకరణ, హెర్బేరియం, అధునిక పద్ధతులపై అధ్యాపకులకు, విద్యార్థులకు సిటీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు తెలియకుండానే మన వృక్ష జాతులు అంతరిస్తున్నాయని, దీనికి కారణం మనకు పర్యావరణం పట్ల అవగాహన లేకపోవటేమేనని ఆయన తెలియజేశారు. భారతీయ వృక్ష పరిశోధన సంస్థ కలకత్తా డైరెక్టర్ మావో ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ మొక్కుల వర్గీకరణ, టిష్యూ కల్చర్ ఎలా పునరుత్పత్తి చేయవచ్చునో వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత సుధాకర్ రెడ్డి, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భ్కార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్ నీరజ, డాక్టర్ కృష్ణవేణి, సుధారాణితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సైఫాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ, బాపూజీ ప్రియ శిష్యులు అమృత్‌కుమార్‌జైన్, నవభారత్ నిర్మాణ సంఘం అధ్యక్షుడు సూరేపల్లి రవికుమార్ తదితరులు ట్యాంక్‌బండ్ వద్దగల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అశాజీవిగా నిలిచిన బాపూజీ 96 ఏళ్ళ వయసులో కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పెద్ద ఎత్తున ఉద్యమించారని ఆయన ప్రశంసించారు. సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ బాపూజీని తెలంగాణ తండ్రిగా వర్ణించారు. చరిత్రలో అజరామంగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి.సంజయ్, పి.సునీల్, యు.దాసు, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్‌కుమార్‌యాదవ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్‌లోకి తీసుకోవాలి

**రాష్ట్ర యాదవ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చక్రధర్‌యాదవ్, శంకర్‌యాదవ్, మహేష్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతావర్త:** రాష్ట్ర మంత్రి వర్గంలో యాదవులకు ఒక్కరికి కూడా అవకాశం కల్పించకోవడం భాదాకరమని వచ్చే మంత్రివర్గ విస్తరణలో యాదవులకు తప్పకుండా అవకాశం కల్పించాలని రాష్ట్ర యాదవ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చక్రధర్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాల్లో యాదవులకు మంత్రులుగా అవకాశం ఉండేదని కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మాత్రం ఒక్కరికీ అవకాశం కల్పించేలదన్నారు. ఏళ్లుగా హైదరాబాద్ నుంచి ఒక్కరికైనా మంత్రివర్గంలో అవకాశం ఇవ్వడం సాంప్రదాయంగా వస్తుందని కావున నగరానికి చెందిన మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, అసెంబ్లీ, మండలి, రాజ్యసభ, కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పిచాలన్నారు. అంతేకాకుండా కోకాపేట్‌లో ఉన్న ఆత్మీయ భవన నినిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ప్రభుత్వం సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు బి.శంకర్‌యాదవ్, మహేష్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జె.శంకర్‌యాదవ్, మధుసూదన్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ లక్ష్మినారాయణకాలనీ ఫీడర్ పరిధిలోని ఐడిఏ ఉప్పల్, లక్ష్మినారాయణకాలనీ, అభయాంజనేయస్వామి దేవాలయం, గుబ్బ కంపెనీ, ఇఎస్ఐ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదే విధంగా నవభారత్ ఫీడర్ పరిధిలోని నవభారత్, చమ్‌వేద, అశోక్‌లేలాండ్, మాడ్రన్ బేకరి, ఎన్‌ఆర్‌బి, అమృంతాజన్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

## రూ.77లక్షలతో వరద కాలువ పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రామంతాపూర్‌లో వరద నీటి కాలువ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ రాంశంకర్‌నగర్ కాలనీలో రూ.77లక్షల వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరద నీటి కాలువ పనులతో స్థానికుల సమస్య కొంత మేరకు నెరవేరుతుందన్నారు. పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమరస్వామి, ఉలుగొండ నారాయణదాసు, కె.లింగం, కాలనీ నేతలు ధర్మారెడ్డి, రఘునాద్, అనిల్‌కుమార్, యాదగిరి, రాజు, సన్నీ, నాగరాజు, శ్రీకాంత్, బిఆర్ఎస్ నేతలు సూరం శంకర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు ఏవి..?



చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నేతలు, విద్యార్థులు

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు నిరసనకు దిగారు. బిజెపి డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు తమ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. పాఠశాలలో ఇప్పటి వరకు మూడు సబెక్టులలో పాఠాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఆరు వందల మంది విద్యార్థులకు కేవలం మూడు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, టీచర్ల కొరతపై ప్రిన్సిపల్ దృష్టికి తీసుకుని వచ్చినా స్పందన లేదని, పాఠశాల విడదీసినా ఇప్పటి వరకు ఉపాధ్యాయులను నియమించలేదని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్ అగ్యమగోచరంగా ఉందని, కొంత మంది దాతల సహకారంతో ప్రైవేటు టీచర్ల సహకారంతో కాల వెల్లదీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని ట్రై అథ్లస్ పోటీలో గోల్డ్‌మెడల్

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఒయులో జరుగుతున్న 10వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెట్ మీట్‌లో భాగంగా ట్రై అథ్లస్ పోటీలలో ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని కె.సాయిశ్రీకి బంగారం పతకం సాధించింది. ఈ మేరకు శనివారం ఆమె నిర్వహకుల నుంచి బంగారు పతకం అందుకున్నారు. వచ్చేనెల 19న జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు విద్యార్థిని పంపించినట్లు తెలిపారు. ట్రైఅథ్లస్ పోటీలో 2088 పాయింట్‌లతో కె.సాయిశ్రీ బంగారం పతకం సాధించి పాఠశాలకు మంచి పేరు సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జోసప్ ఫసాలా, పిఇటి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రామంతాపూర్‌లో పుట్‌పాత్ ఆక్రమణలు తొలగింపు





రామంతాపూర్ రహదారిలో పుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది దృశ్యం.

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన పుట్‌పాత్ ఆక్రమణలను మున్సిపల్ అధికారులు శనివారం తొలగించారు. డిసి అంజనేయులు ఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటరమణ, టిపిఎస్ సురేష్, ఇతర సిబ్బంది పలు ప్రాంతాల్లో పుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రోడ్డుపై ఇష్టారాజ్యంగా పుట్‌పాత్‌లు ఆక్రమించి నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని లైన్స్‌క్లబ్ జిల్లా హెల్త్‌క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో లైన్స్‌క్లబ్, ఉస్మానియా డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం చేస్తూ జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సుమారు 300 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండ సురేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్య సాధనకు కృషి చేయాలి: సిని హీరో కార్తికేయ



అనాధాశ్రమంలో చిన్నారులతో సిని హీరో కార్తికేయ

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ఇతరులకు సహాయమందించడం వల్ల ఆత్మ సంతృప్తి లభిస్తుందని సిని హీరో గుమ్మకొండ కార్తికేయ అన్నారు. ఎల్‌బినగర్‌లోని కీర్తన అనాధ, వృద్ధుల, బాలుర, మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలోని చిన్నారులు కంప్యూటర్ విద్యను నేర్చుకోవడానికి అవసరమైన పరికరాలను విరాళంగా అందజేస్తానని అన్నారు. చిన్నారులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఆత్మవిశ్వాసంతో వాటి సాధనకు కృషి చేయాలన్నారు. అనాధలమన్న అత్మ న్యూనతా భావాన్ని దరిచేరనీయవద్దని సూచించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ జి.రజని విఠల్‌రెడ్డి, డైరెక్టర్ లోహిత రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, సిఏఓ శేషారావు, కీర్తన ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్, మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## మూసి పరివాహక ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం:మంత్రి పొన్నం ప్రభాకర్

**మలక్‌పేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** మూసి పరివాహక ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గంలోని చావుని డివిజన్ చంచలగూడా లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మలక పేట ఎమ్మెల్యే బలాల పలువురు అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి డబుల్ బెడ్‌రూమ్‌లలో ఉన్న గదులు, వంటగది తదితర వాటిని పరిశీలించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న వారితో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చెంచల్‌గూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని వారు పరిశీలించారు. భవనం పూర్తి అయినప్పటికీ ఇంకా వసతి సౌకర్యాలు కల్పించలేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలేజీ సమస్యలు పరిష్కరిస్తామని, విద్యార్థులు బాగా చదువుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లను ఇవ్వడం జరుగుతుందని , భవిష్యత్తులో ఇందిరమ్మ ఇళ్లతో ముందుకు వెళ్తామన్నారు. మూసి పాత నగరంగా కాకుండా, పురోగతి చెందిన నగరంగా మూసి రూపు దిద్దుకుంటుందన్నారు. మూసి ప్రాంతాన్ని అన్ని రకాలుగా పర్యాటక, పారిశ్రామిక, పర్యావరణ, నిటి ఇబ్బందులు లేకుండా, అందమైన టూరిజం ప్రాంతంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బంది, నష్టం లేకుండా చూస్తున్నామని, అందరికీ పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట నిర్మాణంకు అందరూ సహకరించాలని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.



చంచల్‌గూడాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బలాల తదితరులు

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మూసి ద్వారా ప్రపంచానికి తెలిసే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మూసి ప్రక్షాళన, మూసి పునః నిర్మాణం, మూసి భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే వెళ్లినవారు చాలా కంఫర్ట్‌గా ఉన్నారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అనంతరం వనస్థలిపురంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రోడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎంఆర్‌డిసిఎల్ జాయింట్ డైరెక్టర్ గౌతమి, కార్పొరేటర్ సాలాం షహీద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ చౌరస్తాను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం: సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ చౌరస్తాను పరిశీలిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో తలెత్తుతున్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని కీలకమైన ప్రాంతాల్లో ఒకటైన బాలాపూర్ చౌరస్తాను శనివారం ఆమె కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ట్రాఫిక్, పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చౌరస్తాలో ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారుతున్న లేబర్ అడ్డాను, రోడ్లపై చిరు వ్యాపారాలను, అడ్డగోలుగా ఉన్న అక్రమ పార్కింగ్‌లను, దుకాణాల ముందు స్థలాల అక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె చౌరస్తాను ట్రాఫిక్ రహిత చౌరస్తాగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశనం చేశారు. ఇందులో భాగంగా లేబర్ అడ్డా, చిరు వ్యాపారుల తరలింపు, వారికి ప్రత్యామ్నాయంగా మంత్రాల చెరువు వద్ద సూచించిన స్థలంలో ఇబ్బందులు లేకుండా చూడడం, చౌరస్తాలో అక్రమ పార్కింగ్‌లను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా చౌరస్తాలో నలువైపులా కీలకమైన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసే విషయమై ఆమె చర్చించారు. అతి త్వరలో బాలాపూర్ చౌరస్తాను అభివృద్ధిపరంగా తీర్చిదిద్దడానికి రంగం సిద్ధం చేసి అమలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్, డిఇఇ వెంకన్న, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేషన్ ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లతో పాటు ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



వర్షపు నీటి ముంపు సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్

**తార్నాక, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** రాత్రి కురిసిన వర్షానికి నాచారం డివిజన్‌లో పలు ఇండ్లలోకి వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చాయి. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జీహెచ్ఎంసీ సిబ్బందితో ముంపు ప్రాంతాల్లో పర్యటించి సమస్యను తెలుసుకున్నారు. ముఖ్యంగా నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతంలో, ఇంద్రానగర్ స్ట్రీట్ నెం.1 తధితర ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరు వచ్చిచేరింది. అందుకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాన్‌సూన్ సిబ్బందిని అప్రమత్తం చేసి వర్షపు నీటిని ఇండ్లలోనుంచి తొలగింపు పనులను చేయించారు. ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. అదేవిదంగా ముంపు ప్రాంతాల్లో ఒకటున్నర అడుగుల వర్షపు నీటి డ్రైయినేజీ పైపులను ఏర్పాటు చేయాలని చెప్పారు. మాన్సూన్ సిబ్బంది వర్షాకాలం ముగిసే వరకు మ్యాన్ హోల్స్ పక్కన ఎక్కడ కూడా మట్టి ఇసుల లేకుండా చూడాలని పేర్కొన్నారు. మ్యాన్‌హోల్స్ లల్లో చేరిన మట్టికుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, సత్తయ్య యాదవ్, మహేష్ యాదవ్, ఠాగూర్, కిషన్ నాయక్, శ్రీనునాయక్, డీఈ రూపా, ఏఈ ప్రశాంతి తధితరులు పాల్గొన్నారు.

## అధికారులకు అభినందనలు : రేగళ్ల సతీష్ రెడ్డి

**కుషాయిగూడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనాలు ఉత్సవాలు ఘనంగా ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసులు ఇతర సిబ్బంది చేసిన కృషి అనిర్వశనీయమని కాప్రా ఉత్సవ సమితి కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈరోజు వినాయక మండపం వద్ద రెయిన్బో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమానికి పిల్లి సాయిరాం, నమన్ సింగ్ పిలుపుమేరకు వెళ్లి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలో పాల్గొన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి షాక్‌అబ్బర్ శ్రీనివాస్ చారి, ఎర్ర కొండల్ గౌడ్, సింగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలోని శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో లైనెస్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ గోల్డెన్ హెర్ట్స్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు వాకర్లు, చేతికర్రలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లైనెస్ క్లబ్ అధ్యక్షురాలు సంజుక్త, దేవాలయ కమిటీ సభ్యులు ఎన్.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు...



ఎక్సైజ్ పోలీసుల అదుపులో లోకేష్

**హయత్‌నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని కిలోగంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం వివరాలు... హయత్ నగర్‌లో ఓవ్యక్తి గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో తొర్రూర్ క్రాస్‌రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా బొల్లారం ప్రాంతానికి చెందిన పశుపతి లోకేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి 2 కిలోల గంజాయితో పాటు ఐఫోన్-15+ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు అతన్ని తమకు అప్పగించగా..కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి



సిఎం రేవంత్‌రెడ్డితో బోయపలి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ గ్రామానికి చెందిన బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. దాదాపు 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పని చేస్తూ ప్రస్తుతం బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న ఆయనకు పార్టీ అధిష్టానవర్గం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో చోటు కల్పించింది. ఈ మేరకు మార్కెట్ కమిటీ పాలకవర్గం జాబితాలో ఆయనకు డైరెక్టర్‌గా చోటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు మార్కెట్ కమిటీలో చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు వైద్య పరీక్షలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** హయత్‌నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి కిందకు వచ్చే హైదరాబాద్ నగర శివార్లలోని శంషాబాద్ సెక్టార్ ఏరియాకు సంబంధించిన 15 అంగన్‌వాడి కేంద్రాలకు చెందిన చిన్నారులకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడి సెక్టార్ సూపర్‌వైజర్ బిక్షపమ్మ ఆధ్వర్యంలో నర్కుడ పిహెచ్‌సి డాక్టర్ దివ్య చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా బరువు తక్కువ ఉన్న పిల్లలకు ఐరన్ సిరప్స్, విటమిన్ మందులు ఇచ్చారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధి ఉన్న ఇద్దరు పిల్లలను గుర్తించి వారికి తదుపరి చికిత్సల నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం పిల్లల తల్లులకు, బాలింతలకు ఆరోగ్య సమస్యలు, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

### పేద పాలిటెక్నిక్ విద్యార్థినికి ఆర్యవైశ్య సంఘం ఆర్థికసాయం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబంలో ఉంటూ పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్న అల్మాస్‌గూడ రాజీవ్ గృహకల్ప వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని చీదెళ్ళ సాయిప్రియకు బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆపన్న హస్తం అందించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, కార్యవర్గ సభ్యులు బడంగ్‌పేట్‌లోని శ్రీ వాసవి నిలయంలో ఉన్న కార్యాలయంలోపేద విద్యార్థినికి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఎంసిఆర్ కాలనీలో ఖాళీ స్థలాలను కాపాడాలి: బిజెవైఎం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఎంసిఆర్ కాలనీలో ప్రజావసరాల కోసం కేటాయించిన ఖాళీ స్థలాలను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొని అవి కబ్జా కాకుండా రక్షించాలని కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

## కేసుల సత్వర పరిష్కారానికి లోకదాలకు ఎంతో దొహదపడతాయి



లోక్ అదాలతో హాజరైన జిల్లా జడ్జి బాల భాస్కర్

**కుషాయిగూడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** కేసుల సత్వర పరిష్కారం లోకదాలకు ద్వారానే సాధ్యమని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాల భాస్కర్ పేర్కొన్నారు. శనివారం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మొదటి అదనపు సీనియర్ సివిల్‌జడ్జి యస్.రవీందర్, మూడవ అదనపు మేజిస్ట్రేట్ చిరాగ్ మెహతాలతో కలిసి జాతీయ లోక్‌అదాలత్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్జి ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తునామన్నారు. కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్, వాహన ప్రమాద, బ్యాంకు రికవరీ, భూ వివాదాల కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని వారు సూచించారు. ఈ గోడ పత్రికలు అన్ని పోలీస్ స్టేషన్‌లలో ప్రదర్శించాలని సూచించారు.

## బిజెపిలో పని చేస్తున్నందుకు నాయకులు, కార్యకర్తలు గర్వించాలి: నడికుడ యాదగిరి



పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేస్తున్న సభ్యత్వ నమోదు ఇంఛార్జి నడికుడ యాదగిరి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి, రక్షణ కేవలం బిజెపి కేంద్రంలో అధికారంలో ఉంటేనే సాధ్యమవుతుందని ఆ పార్టీ తెలంగాణ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు ఇంఛార్జ్ నడికుడ యాదగిరి స్పష్టం అన్నారు. శనివారం ఆయన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో పని చేయడాన్ని నాయకులు, కార్యకర్తలు గర్వకారణంగా భావించాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి, దేశ రక్షణ, వికసిత్ భారత్‌ల కోసం ప్రధాని నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదనే విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రచారం చేయాలని ఆయన సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయడం ద్వారా పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన కోరారు. కాగా బడంగ్‌పేట్ బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్‌గా చిత్రం శ్రీనివాస్, కో-కన్వీనర్లుగా కుంటి భాస్కర్, బంగారు రాహుల్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేటర్ బంగారు అనితారాణి ప్రభాకర్, నాయకులు రేసు నర్సింహారెడ్డి, మోర లోకం, సామ సుధాకర్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, గుర్రం వంశీరెడ్డి, దేశపాక జగన్, లాలా సందీప్, రాజ్‌కుమార్, సురేష్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.




స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల సందర్భంగా బడంగ్‌పేట్ బట్టేల్ గుట్ట పార్కులో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత, కమీషనర్ రఘు, కార్పొరేటర్లు భీమిడి స్వప్న, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి తదితరులు

## విజిలెన్స్ కమిషనర్ గోపాల్‌కు సత్కారం



గోపాల్‌ను సన్మానిస్తున్న శ్రీనివాసరావు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నూతనంగా నియమించబడ్డ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎంజి.గోపాల్‌ను రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు శనివారం సత్కరించారు. జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌కాలనీలో ఆలూరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాల్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు ముంగపతిరావు, వక్కలంక శ్రీనివాసరావు, దడిగం సుధాకర్‌శర్మా, ప్రమోద్ కొటారు, సీతారామయ్య, చిరువోలు మురళి, ధర్మతేజ, సాయిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో బిజెపి సభ్యత్వ నమోదు



సమావేశంలో పాల్గొన్న సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జులు, ముఖ్యనాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌లు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ నాయకులు నీరంకి రవి, ఉపేందర్‌సింగ్, రింకుగౌర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో నేడు ఉచిత వైద్య శిబిరం

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్ శ్రీషిరిడిసాయిబాబా దేవాలయంలో ఆదివారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ బివి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుండె, పీడియాట్రిక్స్, చెవి, ముక్కు, గొంతు, చర్మ వ్యాధులు, ఎముకలు, గైనకాలజీ, మెదడు, నరాలు, కంటి వ్యాధులు, సాధారణ వ్యాధులకు సంబంధించి శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పార్టీ బలోపే దానికి కృషి చేయాలి: సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** పార్టీ బలోపే దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పిఅండ్‌టికాలనీ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో కొత్త సబ్యులను, వివిధ కాలనీలలో పార్టీ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రజలను కలిసి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరాలాన్నారు. ప్రజల నుండి భారీ స్పందన లభిస్తోందని అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిలకూరి రామ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మిదేవి, మురళి, ఓంకార్, భీష్మచారి, సుబ్బారెడ్డి, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, బొమ్మరాజు సందీప్, రాజేశ్వరి, మీది లోకేష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, దేవి, లక్ష్మి, శ్రీలక్ష్మి, జ్యోతి, జయ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సాయినగర్ కాలనీ ఫేజ్-2 గణేష్ నిమజ్జనం



లడ్డూ విజేత మాధవి, సుధాకర్‌రెడ్డి దంపతులతో కౌన్సిలర్, నాయకులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డు సాయినగర్ కాలనీ ఫేజ్-2లో త్రిశూల్ యూత్ అసోసియేషన్ శ్రీసాయిగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుడి నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో పడమటి మాధవి, సుధాకర్‌రెడ్డిలు 1,20,500 రూపాయలకు పాడి లడ్డూని సొంతం చేసుకున్నారు. మణిహారాన్ని 30,100 రూపాయలకు పాడి మణిహారాన్ని కైవసం చేసుకోగా... లక్కీడ్రాలో చిన్నలడ్డూని పిల్లి వింద్ర దక్కించుకున్నారు. స్థానిక కౌన్సిలర్, విగ్రహదాత వద్దేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు పసుల రాజేందర్, పండుగుల జయశ్రీరాజు, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఇటికల మహేందర్‌రెడ్డి, నాయకులు గంట సుదర్శన్‌రెడ్డి, గోస్కొండ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: కార్పొరేటర్ శ్వేత



పోషకాహారాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ శ్రీ సాయినగర్ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలికలు, మహిళలు, చిన్నారులు తప్పని సరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడి టీచర్లు పద్మిని, సుజాత, రూప, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.